తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

20 ఏప్రిల్ 2024

పేజీలు : 08






# మహబూబ్‌నగర్‌లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

- మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్‌కు జనం నీరాజనం
- చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి శుక్రవారం నామినేషన్ వేనున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి విచ్చేశారు.

మిగతా6లో



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 19 (జనం సాక్షి)**

ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఓటరు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కోరారు. స్వీప్ యాక్టివిటీ (ఓటరు అవగాహన కార్యక్రమం)లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీఓసీ (సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయం) ఆవరణలో ముగ్గుల పోటీ (రంగోలి) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలిపే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాముఖ్యం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకోడానికి ఓటు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని స్వీప్ యాక్టివిటీ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5లో..


## అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పక్కాగా లెక్కించాలి

### ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో ఆయన సమీక్షించారు. ఎన్నికలలో ఖర్చుల లెక్కింపునకు ఏర్పాటు చేసిన కమిటీలు, బృందాలు ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎఫ్ఎస్‌టి బృందాలు వ్యయ పరిశీలకులకు వివరించారు. 6




## గ్రామాల్లో కనిపించని బిజెపి ఎన్నికల ప్రచారం

### అయోమయంలో కార్యకర్తలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్నా నారాయణపేట నియోజక వర్గంలో బిజెపి ఎన్నికల ప్రచారం కనిపించడం లేదు. దాంతో అసలైన బిజెపి కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.రామ మందిరం ప్రారంభోత్సవం, సీతారాముల అక్షతల పంపిణీలో ఉన్న హడావుడి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో కొరవడిందని కార్యకర్తలే అసహనం వ్యక్తం చేస్తున్నారు. 6

## చేర్యాల ప్రాంతానికి బూర చేసింది శూన్యం

- రికార్డు స్థాయిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం
- కాంగ్రెస్ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



మిగతా3లో

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

### ఐసిడిఎస్ అధికారుల సాయంతో మైనర్ బాలిక సఖి కేంద్రానికి తరలింపు

**కొల్చారం ఏప్రిల్ 19 (జనం సాక్షి)**

మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో మైనర్ బాలిక వివాహం జరుగుతున్నదని సమాచారం మేరకు శుక్రవారం కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ గౌస్ ఆధ్వర్యంలో కొల్చారం పోలీసులు గ్రామానికి చేరుకొని మైనర్ బాలిక వివాహాన్ని అడ్డుకొని అనంతరం మైనర్ బాలికను కొల్చారం పోలీసులు ఐసిడిఎస్ అధికారులకు అప్పగించి మెదక్లోని సఖి కేంద్రానికి తరలించారు. సుమారు 17 1/2 సంవత్సరాల వయసు కల బాలిక వివాహం గ్రామంలో జరుగుతున్నట్లు టోల్ ఫ్రీ నెంబర్కు వచ్చిన సమాచారం మీరు కొల్చారం ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామానికి చేరుకొని బాలిక వివాహాన్ని నిలుపుద చేయించి మైనర్ బాలికను బాలిక తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఐసిడిఎస్ డిసిపిఓ కరుణశీలకు సమాచారం ఇవ్వడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, ఐసిడిఎస్ ఔట్ రిచ్ వర్కర్లు సరిత, శంకర్లు కొల్చారం చేరు కొని మైనర్ బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులను మెదక్లోని సఖి కేంద్రానికి తరలించారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్యవి వాహాలు జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 10 98కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా బాలిక సంరక్షణ అధికారి కరుణశీల తెలిపారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

### డి.అంజయ్య మండల విద్యాధికారి

**సదాశివపేట ఏప్రిల్ 19 (జనం సాక్షి):**

సదాశివపేట మండలంలోని పీఎస్ఎంఎల్ కాలనీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండల విద్యాధికారి డి అంజయ్య పరిశీలించడం జరిగిందన్నారు. 45 పాఠశాలలో 57 పనులు ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలన్నారు. 57 పనులకు కోటి 56 లక్షలు పనులు చేసుకోవడానికి వీలు ఉందన్నారు. పాఠశాలలు తిరిగి జూన్ 12 న ప్రారంభం అవుతాయి కాబట్టి అంతలోపు 57 పనులు పూర్తి చేసి పాఠశాలలో పెయింట్ పూర్తి చేయాలి. ప్రధానోపాధ్యాయులు ఏఏపిసి చైర్మన్లు సంబంధిత ఏఈ తో కోఆర్డినేట్ చేసుకొని పనులు పూర్తి చేసుకోవాలన్నారు. డిఈఓ కలెక్టర్ వారానికి ఒకసారి అమ్మ ఆదర్శ పాఠశాలను సమీక్ష చేస్తున్నారు.



## ఈనెల 22న అంతర్ రాష్ట్ర భజన పోటీలు

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఈనెల 22 రాత్రి 7 గంటలకు అంతర్ రాష్ట్ర భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో నూతనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ మును పురస్కరించుకొని ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

# పాలన గాలికి వదిలేసి పెట్రోల్ సీసాలతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులు

### బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ

**వనపర్తి బ్యూరో ఏప్రిల్19(జనం సాక్షి)**

పాలన గాలికి వదిలేసి పెట్రోల్ సీసాలతో కాంగ్రెస్ నాయకులు తిరుగుతున్నారని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ గురువారం జరిగిన సంఘటనను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. శుక్రవారం చీమనగుంటపల్లి గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ వనపర్తిలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డా.జి.చిన్నారెడ్డి కి మధ్య వర్గ పోరుకు తెరలేపి వనపర్తి అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల నాయకులను చేర్చుకోవడం పైనే ధ్యాస పెట్టారని అసెంబ్లీ పలితాల రోజు రాజీవ్ చౌరస్తా వేదికగా నవంబర్ 30 తారీఖు వరకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యం ఉంటుందని, ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోనని నా విజయానికి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుంటానని ప్రగల్బాలు పలికిన ఎమ్మెల్యే మేఘారెడ్డి మూడు నెలల్లోనే మాట మార్చి గతంలో



తనతో పాటు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులను చేర్చుకోవడాన్ని నిజంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పట్ల ఎమ్మెల్యే చిత్తశుద్ధి,నిబద్ధతను గమనించాలని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డా.జీ.చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యేకు దీటుగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహించే క్రమంలోనే శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరస్పర దాడులు చేసుకున్న విషయం అందరికీ తెలిసినదేనని, తాజాగా గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి సమ్మతి లేకుండా టిఆర్ఎస్ నాయకులను పార్టీలో చేర్చుకునే విషయమై స్వయంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంట్లో ఆయన సమక్షంలోనే ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడని అదే జరిగి ఉంటే ఎమ్మెల్యేకు కూడా పెను ప్రమాదం సంభవించేదని కాంగ్రెస్ పార్టీ నాయకులే అనుకుంటున్నారని 6 గ్యారంటీల అమలుతో పాటు రైతన్నలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పట్టణంలో రోడ్ల విస్తరణ లాంటి ప్రజావసరాలు పక్కనపెట్టి కేవలం చేరికలపైనే దృష్టి సారించారంటే పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోతున్నామని తెలిసి ప్రతిపక్ష నాయకులను చేర్చుకుంటున్నారని ఇకనైనా వర్గ పోరుకు తెరదించి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లేని పక్షంలో వనపర్తి ప్రజల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, కిసాన్ మోర్చా నాయకులు కదూరు చిన్నయ్య యాదవ్, కేశవాచారి, ఐటీ సెల్ జైపాల్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మేడమోని కుమార్, కర్ణాకర్ రాజ్ కుమార్, బి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు ఖాయం



### సిపిఎం అభ్యర్థి నామినేషన్కు తరలిన పార్టీ శ్రేణులు

**కొమురవెల్లి ఏప్రిల్ 19 (జనం సాక్షి)**

సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపు ఖాయమైందని ఆ పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి దాఖలు చేసే నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు ప్రజలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో డబ్బు సంచులు, లిక్కర్ సీసాలతో వచ్చే పార్టీలను ఓడించి ప్రజల కోసం కష్టపడే స్వచ్ఛమైన సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ అభ్యర్థి లక్ష మెజారిటీతో గెలవడం ఖాయమని నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన జనాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, బద్దిపడగ కిషా ట్రెడ్డి, అత్తిని శారద, తాడూరి ప్రశాంత్, నాయకులు తేలు ఇస్తారి, సార్ల యాదయ్య, బాలస్వామి, రవీందర్, బాలకిషన్ సత్తయ్య చంద్రం తాడ్కపల్లి శ్రీను నీల బిక్షపతి దాసరి మహేష్ రాజు సురేందర్ రెడ్డి పద్మ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువులకు ఆర్థిక సాయం



### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహిమొద్దీన్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 19(జనం సాక్షి)**

దౌల్తాబాద్ మండల పరిధిలో తిరుమలాపూర్ గ్రామనికి చెందిన బాగోల్ల జానమ్మ, భూధయ్య రెండవ కుమార్తె యేసుమని వివాహానికి 5000 రూపాయలు, ముబారస్ పూర్ గ్రామానికి చెందిన గుట్టమీది యాదమ్మ కుమార్తె లత వివాహానికి 5000 రూపాయలు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు దౌల్తాబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రహీముద్దీన్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్, మాజీ సర్పంచ్ యాదగిరి, మల్లేశం పల్లి మాజీ సర్పంచ దార సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహనరావు, ఖలీలుద్దీన్, చిలుక వైకుంఠం, సల్ల స్వామి, రమేష్ గౌడ్, రాజయ్య, కిష్టయ్య, జలంధర్, నరేష్, బాల గౌడ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బంగారు మైసమ్మ ముఖ ద్వారా ప్రారంభోత్సవం

**సదాశివపేట ఏప్రిల్ 19 జనం సాక్షి :**

సదాశివపేటలోని శ్రీ బంగారు మైసమ్మ మందిర ముఖద్వారం కీర్తిశేషులు అడ్డగట్ల లక్ష్మమ్మ నారాయణ జ్ఞాపకార్థంగా వారి కుమారులు అడ గట్ల వెంకటేశం బ్రదర్స్ తమ సొంత ఖర్చులతో ముఖద్వారంను నిర్మించడం జరిగింది. ఈ సం దర్భంగా హట్కరి పేట పద్మశాలి సమాజం సం ఘం అధ్యక్షులు అడగట్ల మనోహర్ మరియు ము న్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అడ్డ గట్ల వెంక టేశం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం సంఘం పెద్దలు అంబటి విశ్వనాథం పాసికంటి మల్లేశం ఎన్నెం మల్లేశం కోట రవీందర్ రాపోలు దత్తాత్రి శ్రీనివాస్ గంజి వెంకటేశం బంగారు మైసమ్మ మందిరం ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు అడ్డగట్ల వెంకటేశం అడ్డగట్ల మనోహర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్19 (జనం సాక్షి)**

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం లో శుక్రవారం చోటు చేసుకుంది. అయిజ మండలం ఎక్లాస్ పురం గ్రామానికి చెందిన ఇజ్రాయిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి పని నిమిత్తం ఎర్రవల్లి చౌరస్తాకు బైక్ పై వెళ్తుండగా, గద్వాల మండలం అనంతపురం స్టేజ్ సమీపంలో గద్వాల్- కర్నూల్ జాతీయ రహదారి పై పాల వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇజ్రాయిల్(45) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో పద్మమ్మతో పాటు కూతురికి గాయాలు కాగ చికిత్స కోసం గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పులిమామిడి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**సదాశివపేట ఏప్రిల్ 19 (జనం సాక్షి):**
సంగారెడ్డి నియోజక వర్గంలోని పులి మామిడి రాజు కి చెందిన అనుచరులు ఇవాళ బిజెపి పార్టీ నుండి పెద్ద ఎత్తున టిఎస్ఐఐసి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మరియు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో దాదాపుగా 200 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి చేర్యాల ఆంజనేయులు సదాశివపేట జడ్పీటీసీ గాడిల రాంరెడ్డి ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సిగ్మెంట్ లో ఖచ్చితంగా కాంగ్రెస్ గెలుస్తుందని, కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలకు ప్రజలు ఆకర్షితులవు తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఖ చ్చితంగా 10 కి పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. రెండు మూడు రోజుల్లో ఇంకా ముఖ్య నాయకులు సియం సమక్షంలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని మీడియా ముందు తెలియపరచారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నక్కల శ్రీనివాస్, తిర్మల్, బొట్టు వెంకన్న, గారెల తుల్జారాం, వాహెబ్, వడిగే నర్సిములు, రాములు, ప్యాట మల్లేశం, సిద్దునూరి మహేష్, తెనుగు రమేష్, వడియేపల్లి యాదయ్య, వెంకటాద్రి వెంకటపురం యాదన్న, మల్లెం లక్ష్మణ్, మెట్టు వినోద్ కుమార్, రాగం అనిల్, గుణాకర్, మహేష్, గొల్లగూడెం మల్లేశం(ధన), నర్సిములు, భువన్ పటేల్, తాలెల్మ రాము, సోమశంకర్, ఏర్వ మహేష్ మరియు వివిధ కులస్తులు, మైనాటిరీ సోదరులు పాల్గొన్నారు.



# ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 19(జనం సాక్షి )**
దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు రాయపోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, కాంగ్రెస్ పార్టీ మండల్ మైనార్టీ సెల్ సాజిద్, యూసుఫ్, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, బాసం నరసింహారెడ్డి, అర్జున్, రఘుపతి రెడ్డి, కొంగరి శ్రీనివాస్ ,అశోక్, రాయాపోల్ మండల్ కాంగ్రెస్ యూత్ నాయకులు దయాకర్ కరుణాకర్, ప్రశాంత్,స్వామి, ఈదేశ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 19(జనం సాక్షి)**
దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను దుబ్బాక కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా కార్యకర్తలు నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసిన అభిమాన బృందం. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని నా జీవితం పూర్తిగా దుబ్బాక ప్రజల కోసం తరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి ,కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, పడాల మల్లేశం, పంచమి గణేష్, పంజా రమేష్, దొమ్మాట స్వామి, కోనాపూర్ కుమార్, ఏసు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సీతా రామచంద్ర స్వామి జాతర మహోత్సవం

**కోహెడ ఏప్రిల్ 19 (జనం సాక్షి):**
కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి, శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి హరిహర క్షేత్రం దేవాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి వార్షిక పంచాహ్నిక కల్యాణ ఉత్సవాలలో భాగంగా సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు జరుగన్నాయని ఆలయ పురోహితులు డా. కోహెడ ప్రసాద్ రావు శర్మ అన్నారు. సాయంత్రము 5 గంటల నుండి బండ్లు తిరగనున్నాయి. అలాగే జాతర ఉత్సవము ఉంటుందని తెలిపారు.జాతర ఉత్సవము రోజున స్వామి వారిని దర్శించుకున్న వారికి సంవత్సరము పొడవున స్వామివారిని దర్శించుకున్న పుణ్య ఫలం లభిస్తుందని అన్నారు. స్వామివారి ఆలయం నుండి హై స్కూల్ వరకు పల్లకిలో స్వామివారి శోభాయాత్ర ఉంటుంది. అలాగే భజనలు కోలాటంలతో స్వామివారి శోభాయాత్ర కొనసాగుతూ ఉంటుంది. శ్రీరాములపల్లి భజన మండలి వారిచే భజన కార్యక్రమాలు ఉన్నాయని ఆయన అన్నారు.అనంతరం అన్నదానము, స్వామివారి బలిహరణ కార్యక్రమాలు ఉంటాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాల్సిందిగా ఆయన కోరారు.



# అకాల వర్షం అపార నష్టం అన్నదాత ఆందోళన

### రాలిన మామిడి కాయలు, తడిసి ముద్ధయిన ధాన్యం

**చేర్యాల ఏప్రిల్ 19 (జనం సాక్షి) :**
చేర్యాల మండలంలో ఆకునూరు, రాంపూర్, కొత్తదొమ్మాట గ్రామాలలో శుక్రవారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి ఐకెపి, పీఏసీఎస్ కేంద్రాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. గాలి దుమారానికి మామిడి తోటల్లో కాయలు రాలిపోయి నేల పాలు కావడంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వృక్షాలు విరిగిపోయి విద్యుత్ స్తంభాలు పడిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ వర్షానికి నోటి కాడికి వచ్చిన బుక్క నేలపాలు అయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



# సిపిఐ(ఎం) ఎంపీ అభ్యర్థి నామినేషన్‌కు తరలిన కార్యకర్తలు

**చేర్యాల ఏప్రిల్ 19 (జనం సాక్షి) :**
పోరాటాల వారధి ప్రజా సమస్యలపై పోరాడే గొంతుక సిపిఐ (ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి అందే బీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ నామినేషన్ సందర్భంగా జరిగే భారీ ర్యాలీ ప్రదర్శన కార్యక్రమానికి చేర్యాల ప్రాంతం నుండి సిపిఐ(ఎం), ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి, బీరయ్య లు మాట్లాడుతూ.. మతోన్మాద, అవకాశవాద రాజకీయ పార్టీలను ఈ పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాల వారధిగా పనిచేస్తున్న సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించి పార్లమెంటులో ప్రజల గొంతుకను వినిపించాలని వారన్నారు.

# చేర్యాల ప్రాంతానికి బూర చేసింది శూన్యం

**చేర్యాల ఏప్రిల్ 19 (జనం సాక్షి) :**
చేర్యాల ప్రాంతానికి మాజీ ఎంపీ ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ చేసింది శూన్యమని కాంగ్రెస్ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో భువనగిరి ఎంపీగా పనిచేసిన బూర నర్సయ్య గౌడ్ ఈ ప్రాంతంలో ఒక్క బీసీ నాయకున్ని కూడా తయారు చేయలేదని, నాగపురి కుటుంబం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలను రాజకీయంగా ప్రోత్సహించి ఒక ఎస్సిని కొమురవెల్లి దేవస్థానము చైర్మన్‌గా చేసి నియమించామని గుర్తు చేశారు. చేర్యాలకు తమ హయాంలో పాలిటెక్నిక్ కళాశాల తెచ్చామని గొప్పలు చెబుతున్న బూర నర్సయ్య గౌడ్ మాటలు పచ్చి అబద్దమని విమర్శించారు. 2014 కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మంజూరైన విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం నాటి నుండి నేటి వరకు నిత్యం ప్రజల కోసం కృషి చేస్తున్న నాగపురి కుటుంబాన్ని విమర్శిస్తే బూర నర్సయ్య గౌడ్ ను ఈ ప్రాంతంలో ప్రజలు తిరగనివ్వరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే చేర్యాల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తమ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రికార్డ్ స్థాయిలో విజయం సాధించడం ఖాయమని ఆయన భీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన కాటేపాగ ఆంజనేయులు(38) అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దారా రమేష్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడెమోని శ్రీను, గోపాల్, యాదయ్య, శేఖర్, దారా ఆంజనేయులు, నర్సింహులు, అరుణ్, బాలయ్య, రామకృష్ణ, మల్లేష్ గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి అలవెన్స్ ఉపాధి హామీ కూలీలకు వెంటనే ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి అంజనేయులు
- మేట్ల వ్యవస్థను కొనసాగించాలి



వీపనగండ్ల ఏప్రిల్ 19 (జనం సాక్షి)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి పని ప్రదేశాల పర్యటనలో భాగంగా వీపనగండ్ల మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో తుమ్మల చెరువులో జరుగుతున్న ఉపాధి పని ప్రదేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న కూలీలకు క్రమంగా కూలీ డబ్బులు ఇవ్వడం లేదని, 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పనిచేస్తున్నా కూలీ గిట్టుబాటు కావడం లేదు అని అన్నారు. మరోపక్క వేసవికాలం అలవెన్స్ అమలు చేయడం లేదు, ఉపాధి పథకానికి కూలీలు అంగీకరించని ప్రభుత్వాలు మారుతూ కొత్త పద్ధతులు పాటిస్తున్నాయని అన్నారు. దీనివలన కూలీలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మార్పు చేయడం వలన మాకు ఎలాంటి ఉపయోగం లేదని కూలీలు అన్నారు. గంప, పార, గడ్డపారలకు డబ్బులు ఇవ్వడం లేదు, రవాణా చార్జీలు ఇవ్వడం లేదు, రెండుసార్లు ఫోటో క్యాప్చర్ పెట్టడం మూలంగా, మరియు కనీసం నాలుగు గంటలకు అని పెట్టడం వలన, గతం మాదిరి కొలతలను యథావిధిగా కొనసాగించడం మూలంగా, కూలీలకు గిట్టడం లేదు. గ్రూపు పద్ధతి పెట్టి, ప్రతి గ్రూపుకు ఒక మేటును పెట్టి కమిషన్ ఇవ్వడం వలన, కూలీల సంఖ్య పెరిగేది. రైతు పొలాలకు లేవలింగ్ పనులు సక్రమంగా నడిచేది. ప్రస్తుతం రైతుల కు అవసరమైన లెవలింగ్ పనులు కూడా పెట్టడం లేదు. అంటూ కూలీలు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనులు సక్రమంగా జరగటం కూలీల సంఖ్య పెరగాలంటే, కూలి 600 రూపాయలకు పెంచుతూ, క్రమం తప్పకుండా కూలీ డబ్బులు ఇవ్వాలని, గతం మాదిరిగా మేట్ల వ్యవస్థను తిరిగి ప్రారంభం చేయాలని, రైతుల పొలాల్లో గతం మాదిరిగానే లేవలింగ్ పనులు ప్రారంభం చేసి, సమ్మర్ అలవెన్స్ ను తిరిగి ప్రారంభించి, పనిముట్ల కు రోజువారిగా 20 రూపాయల చొప్పున ఒక్కొక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. వ్యవసాయంలో పనులు లేని కారణంగా ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికి వంద రోజులు లేదా జాబు కార్డు ఉన్నవారికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగ వీరయ్య, వెంకటయ్య మరియు మహిళా కూలీలు పాల్గొన్నారు.

# ఈడిగ బాలమ్మకు భోజనం ఏర్పాటు



వీపనగండ్ల ఏప్రిల్ 19 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు గ్రామ పెద్దలు,రైతు కమిటీ పెద్దలు ఎస్.వెంకటస్వామి,సంగం వెంకటయ్య,వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల నుండి భోజనం లేక అలమటిస్తున్న ఈడిగ బాలమ్మకు పండ్లు, బ్రెడ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతు కమిటీ పెద్దలు మాట్లాడుతూ గత 30 రోజుల నుండి కనీ పెంచిన కొడుకులు అన్నం పెట్టకుండా రోడ్డున పడేశారు. తల్లి ఆకలితో అలమటించి.. చివరకు బస్టాండ్ ను ఆశ్రయించింది. కాబట్టి ఈడిగ బాలమ్మ ను ఎవరు పట్టించుకునే నాధుడే లేడు. కాబట్టి గ్రామ పెద్దలే ఒక నిర్ణయం తీసుకొని ఉదయం,మధ్యాహ్నం,రాత్రి మూడు పూటలు భోజనం ఏర్పాటు చేసే నిర్ణయము తీసుకుంటున్నామని వారు తెలిపారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈడిగ బాలమ్మకు న్యాయం జరిగే విధంగా చూడాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు. లేనిచో ఉన్నత అధికారుల కార్యాలయం ముందు ధర్నాలు చేపడతామని గ్రామ పెద్దలు,రైతు కమిటీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వారెడ్డి,ముంత రాజు,ముదిగొండ గోపి, మాదాపురం ఈశ్వరయ్య,తేర్లపల్లె బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## టిపిఎల్ బహుమతులు ప్రధానంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో శ్రీరామన పురస్కరించుకొని నిర్వహించినటువంటి టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా గెలుపొందిన టీముకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ బహుమతులు ప్రధాన కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి బహుమతులు అందజేశారు. బహుమతుల ప్రదాత వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి మొదటి బహుమతి 40000 రూపాయలు ఇవ్వడం జరిగినది. రెండవ బహుమతి ప్రదాత బీరం రాజశేఖర్ రెడ్డి బ్రహ్మారెడ్డి హాస్పిటల్ పెబ్బేరు 30000 రూపాయలు అందజేశారు. ఫీల్డ్ ప్రదాత వలుస రాజా గౌడ్, టిపిఎల్ విన్నర్ టీం తాడిపత్రి టీం రన్నర్ కు టీం కేతేపల్లి టీం. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి బీసీసెల్ అధ్యక్షుడు పలుసరాజా గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి తాటిపాముల కాంగ్రెస్ నాయకులు సురేష్ అంజి మధు మరియు ఆశన్న టీం ప్లేయర్ తాటిపాముల గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్ఓసి కాపీని అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 19 జనం సాక్షి



అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం పులికల్ గ్రామానికి చెందిన పి.మెహిబుబ్ కి 1 లక్ష 50 రూపాయలు ఎల్ఓసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరు నాగేశ్వర్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా మత్స్యశాఖ చైర్మన్ టి .గోపాల్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి బాయి, అదనపు గ్రామీణా భివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బాధితులను పరామర్శించిన జెడ్పీటీసీ

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

శ్రీ రంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన మాల శేఖర్, బాబు అన్నదమ్ములు పెబ్బేరుకు వెళ్ళుతూ శ్రీ రంగాపురం శివారు నాగరాలకు మలుపు దగ్గర బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరిగి శ్రీ రంగాపురం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారిని శ్రీ రంగాపురం మండలం జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ పరామర్శించి కావాల్సిన వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. బాధితులను పరామర్శించడానికి వెళ్లిన జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగుల పరీక్షల కొరకు తెప్పించి పని చేయకుండా మూలకు పడిన సీబిపి మిషన్ గురించి డాక్టర్ తో వాకబు చేసి రోగులకు దాని అవసరం పరిగణనలోకి తీసుకుని ఆ మిషన్ పని చేయడానికి ఏ ఖర్చు అయినా నేను భరిస్తాను అని హామీ ఇచ్చి తక్షణమే అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శ్రీ రంగాపురం వార్డ్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచందర్, బహుజన రమేష్ లు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ ప్రవీణ్ నామినేషన్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19(జనం సాక్షి):

రెండవరోజు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యింది. భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా రేపల్లె శివ (ఆర్ఎస్) ప్రవీణ్ కుమార్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను దాఖలు చేసారు. ఆర్ ఎస్ ప్రవీణ్ వెంట మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్‌లు ఉన్నారు. మొదటి, రెండవ రోజున కలుపుకుని ఇప్పటివరకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.




## బెల్ట్ షాపులపై దాడి

### మద్యమం స్వాధీనం చేసుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో శుక్రవారం తెలుగు ఈశ్వరయ్య ఇంటిలో మద్యం అమ్ముతున్నాడు అన్న నమ్మదగిన సమాచారం మేరకు అట్టి ఇంటిపై రైడ్ చేసి కింగ్ ఫిషర్ బీర్లు 10 ఒక ఆఫీసర్ ఛాయిస్ ఫుల్ బాటిల్ ఐబి క్వాటర్లు రెండు పది డెక్కన్ బ్లూ కంపెనీ చెందిన క్వార్టర్ సీసాలు పట్టుకున్నారు. గ్రామాలలో బెల్టు షాపు ఎవరైనా నిర్వహించినట్లు మా దృష్టికి వస్తే (లేదా) ఇన్ఫర్మేషన్ ఇస్తే అటు బెల్టు షాపులపై దాడులు చేయడం జరుగుతుందని ఎస్ఐ వెంకటేశ్వర్లు బెల్ట్ షాపు యజమానులకు హెచ్చరించారు.

# మహబూబ్ నగర్‌లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**మొదటి పేజీ తరువాయి..**

దీంతో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, బైక్ ర్యాలీలు, ఆటపాటలతో కాంగ్రెస్ శ్రేణులు కోలాహలం చేశారు . మహబూబ్ నగర్ కు ముఖ్యమంత్రి వస్తున్నారని వారికి స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ సహకారంతో భారీ గజమాలతో ముఖ్యమంత్రి నీ ఘనంగా సన్మానించారు. మహబూబ్ నగర్‌లో భారీ జనంతో ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ వద్ద ముఖ్యమంత్రి ప్రసంగం చేశారు. అనంతరం భారీ జన సందోహం మధ్య ర్యాలీగా వెళ్లి చల్లా వంశం రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి రాకతో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపించింది.



**నన్ను గెలిపించండి మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించండి**
**మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశం రెడ్డి**

మహబూబ్ నగర్ ఎంపీ గా నన్ను గెలిపించి మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశం రెడ్డి ప్రజలను కోరారు. తన నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం కార్నర్ సమావేశంలో చెల్లా వంశి చంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల , నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, జనంపల్లి అనిరుద్ రెడ్డి, వాకిట శ్రీహరి, పర్ణిక రెడ్డి , వీర్లపల్లి శంకర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, ప్రతాప్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబద్దుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, రాధా అమర్, సిరాజ్ ఖాద్రి, వినోద్ కుమార్, సంజయ్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, రాములు తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పక్కాగా లెక్కించాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్, ఎంసీఎంసి బృందాలు జిల్లాలో సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించేలా నోడల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వీఎస్‌టి, వివిటిలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు ఆయా వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలని అన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్‌లు, రిజిష్టర్‌లు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిణి ,జిల్లా సహకార అధికారి పద్మ, మహబూబ్ నగర్ జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, నారాయణ పేట జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి కె.కోదండ రాములు, 7 అసంబ్లీ సెగ్మెంట్ల సహాయ వ్యయ పర్యవేక్షణా అధికారులు, అకౌంట్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, వీఎస్‌టి, వివిటి, ఎస్ఎస్‌టి బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కనిపించని బిజెపి ఎన్నికల ప్రచారం

**మొదటి పేజీ తరువాయి..**

షెడ్యూల్ వెలువడ్డాక కొంత హడావుడి చేసిన నామినేషన్ వేసినప్పటికీ ప్రచారం మందగించింది అని చెప్పవచ్చు. గురువారం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గా డి.కే.అరుణ వేసిన నామినేషన్ కార్యక్రమానికి సైతం ఈ నియోజక వర్గం నుంచి ఆశించిన స్థాయిలో కార్యకర్తలు వెళ్లలేదని కార్యకర్తలే చెబుతున్నారు.అయితే నియోజక వర్గంలో కార్యకర్తల బలానికి గానీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కానీ ఎలాంటి కొదువ లేదని చెప్పవచ్చు.కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాటు ఇటీవల జరిగిన నాయకత్వం అసంతృప్తులు పూర్తిగా చెరిగి పోలేదన్న వాదన వినిపిస్తున్నది. దాంతో కెంద్ర నాయకత్వం ఈ నెల 24 నుంచి ఇచ్చిన ఇంటింటికీ బిజెపి మేనిఫెస్టో ప్రచారం నామమాత్రంగానే సాగింది. బిజెపి అభ్యర్థి డికే.అరుణ ఇంటింటి ప్రచారం నారాయణపేట మండలంలోని సింగారంలో స్వయంగా ప్రారంభించారు.కానీ ఆప్రచారాన్ని ఎ గ్రామంలోను కొనసాగించలేదని కార్యకర్తలే బాహాటంగా చెబుతున్నారు.నామమాత్రంగా పట్టణంలో,మండల కేంద్రాల్లో రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని మమ అనిపించారు.రాష్ట్ర జిల్లా నాయకులు అభ్యర్థి డి కే అరుణ వచ్చినప్పుడు ఆమె వెంట తిరగడానికి పరిమితం అవుతున్నారు కానీ ప్రచారంపై దృష్టి సారించడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు.ఇలా అయితే ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోడీ హవా ఎంత ఉన్నా శేత్ర స్థాయిలో పని చేయకపోతే ఫలితం తారుమారు అయ్యే ప్రమాదం ఉందని కార్యకర్తలు వాపోవడనే కాకుండా రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా నాయకులు స్పందించి ప్రచారం ముమ్మరంగా చేయాలని మంచి వాతావరణాన్ని పాడు చేసుకోవద్దని హితవు పలుకుతున్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







**మక్తల్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)**

ఉట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్థానిక వివేకానంద చౌరస్తాలో అక్షయ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తదనంతరం డాన్స్ మాస్టర్ అక్షయ్‌ను టీవీవీ జిల్లా సమన్వయకర్త మహేష్ గౌడ్, సిఆర్పి శివకుమార్,బిజెపి నాయకులు ఎం. అశోక్, టప్ప వెంకటేష్, రాఘవేందర్‌తో పాటు మిత్రులు ఘనంగా పూలమాల శాలువాతో సత్కరించి మాట్లాడారు. అక్షయ్ కుమార్ గత రెండు నెలల నుంచి చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నృత్యం నేర్పించాలని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఇతర కళలలో కూడా రాణించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.





